నేడు పెద్దాపురంలో చేనేత సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 7న భాస్కర కాలనీలోని ముప్పన వీవర్స్ కమ్యూనిటీ భవనంలో చేనేత కార్మికుల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పెద్దిరాజు తెలిపారు. బుధవారం స్థానిక మెయిన్ రోడ్డులోని చేనేత సహకార సంఘ కార్యాలయ భవనంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. ఈ సదస్సులో క్లస్టర్ పరిధిలో చేనేత అభివద్ధికి తీసుకోవలసిన చర్యలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమకు, చేనేత కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తారన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, బి.రామ్ కుమార్ పాల్గొంటారన్నారు.

కార్మికుల వెతలు పట్టని కూటమి

- సంక్షేమ బోర్డు కోసం నిరీక్షణ
- నిధులను దారి మళ్లించిన గత సర్కారు
- పునరుద్ధరించలేకపోతున్న కూటమి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. అధికారంలోకి రావడం కోసం కూటమి సర్కారు అనేక హామీలతో మభ్యపెట్టింది. దీనిలో భాగంగానే నిర్మాణ రంగ కార్మికులకు వాగ్దానాలు చేసింది. సంక్షేమ బోర్డ్ ద్వారా పథకాలను అమలు చేస్తామంటూ చెప్పుకొచ్చింది. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదు. ఉమ్మడి జిల్లాలోనే కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఉన్నప్పటికీ కార్మికుల గోడు వినే నాథుడు కరువయ్యారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 53 రకాల భవన నిర్మాణ పనులు చేస్తూ దాదాపు రూ.5 లక్షల మంది

కార్మికులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ప్రస్తుతం ఉపాధి అవకాశాలు తగ్గుతున్న నేపథ్యంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు సైతం భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారు ఎక్కువయ్యారు. కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, పిఠాపురం, పెద్దాపురం వంటి ప్రాంతాలలో ఈ రంగంలో యువత పని చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం సంక్షేమ బోర్డును పూర్తిగా విస్మరించడంతో కార్మికులు అన్యాయానికి గురయ్యారు. కార్మికుల శ్రమతో సెస్సు రూపంలో వసూలు చేసిన రూ.వందల కోట్ల నిధులను ఇతర కార్యకలాపాలకు మళ్లించడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సంక్షేమ బోర్డును నిలుపుదల చేస్తూ 2021 సెప్టెంబరులో మెమో 1214ను తీసుకొచ్చింది. దీంతో వేలాదిమంది నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు. దీంతో సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సంక్షేమ బోర్డు నిధులు రూ.2 వేల కోట్లు బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేయాలని అనేక పోరాటాలు సాగించారు. వెల్ఫేర్ బోర్డ్ ద్వారా అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం, పెండింగ్ క్లైములు పరిష్కారం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని దశల వారీగా నేటికీ పోరాడుతున్నారు.

పథకాలకు దూరం

భవన నిర్మాణరంగ కార్మికులకు లేబర్ వెల్ఫేర్ బోర్డు ద్వారా లేబర్ కార్డును పొందితే సంక్షేమ పథకాలను అందించేవారు. కార్మికుడు పనిలో ఉన్నపుడు లేదా పని నుంచి ఇంటికి వెళ్లేటపుడు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5 లక్షలు, శాశ్వత అంగవైకల్యానికి గురైతే రూ.2 లక్షల చొప్పున లేబర్ వెల్ఫేర్ బోర్డ్ ద్వారా ప్రమాద బీమాను అందించేవారు. కార్మికుడి పిల్లలకు పెళ్లి చేస్తే పెళ్లి కానుక కింద రూ.10 వేలు, ప్రసూతి ఖర్చు కింద రూ.20 వేలు, విద్యార్థుల స్కాలర్‌షిప్ కింద రూ.1200 చొప్పున ఇచ్చేవారు. ఈ పథకాలన్నీ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో సంబంధం లేకుండా లేబర్ వెల్ఫేర్ బోర్డ్ ద్వారా మాత్రమే భవన నిర్మాణ కార్మికులకు అందేవి. గత ప్రభుత్వం వీటన్నిటినీ రద్దు చేసి ప్రభుత్వం ద్వారా మాత్రమే అమలు చేస్తూ, ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన వారికి వైఎస్ఆర్ బీమా కింద, పెళ్లి కానుకను వైఎస్ఆర్ కళ్యాణ మస్తు కిందకు మార్చేశారు. ఇక ఆరోగ్యశ్రీ చూపుతూ మెటర్నిటీ ఖర్చులను ఇవ్వడం మానేశారు. ఇలా తీవ్ర అన్యాయానికి గురయ్యారు.

సిఐటియు పోరాటాలు

సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు అనేక రూపాల్లో ఆందోళనలు చేస్తున్నాం. సంక్షేమ బోర్డు నిధులను కార్మికులకు మాత్రమే ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తూ దఫదఫాలుగా నిరసనలు చేసాం. పెండింగ్‌లో ఉన్న పరిహారాలను తక్షణం విడుదల చేయాలి. సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో స్పష్టంగా చెప్పినప్పటికీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటూ తేల్చడం లేదు. ఈ డిమాండ్లపై సెప్టెంబర్ 15న చలో విజయవాడ ద్వారా రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి చేపట్టాం.

- రొంగల ఈశ్వరరావు,
జిల్లా ప్రధాన కార్యదర్శి, భవన నిర్మాణ కార్మికుల సంఘం.

నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇళ్ల నిర్మాణం కోసం హౌసింగ్ లోన్లు విడుదల కాకపోవడం వల్ల నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది. తక్షణమే లోన్లు విడుదల చేసి నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలి. సంక్షేమ బోర్డు ద్వారా తక్షణమే పథకాలను అమలు చేయాలి.

- నిట్ల శ్రీను, జిల్లా అధ్యక్షుడు,
భవన నిర్మాణ కార్మికుల సంఘం.

పటిష్టంగా పిసిపిఎన్‌డిటి చట్టం అమలు

ప్రజాశక్తి-కాకినాడ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

ఆడశిశు జననాల పట్ల వివక్షను అరికట్టే చర్యల్లో భాగంగా జిల్లాలో పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ (పీసీపీఎన్డీటి) చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో చట్టం అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం లింగ నిర్ధారణ పరీక్షలు రూపుమాపేందుకు ప్రజల్లో విస్తత అవగాహన కల్పించే నిమిత్తం నూతనంగా ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్, వాట్సాప్ నెంబర్ల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మాట్లాడుతూ ఆడశిశు జననాల పట్ల వివక్షను అరికట్టేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లాలో మొత్తం 17 ప్రభుత్వ, 141 ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు ఉన్నాయన్నారు. అన్ని స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. గత జులై నెలలో 27 ఆకస్మిక తనిఖీలు, 13 ఆపరేషన్లు చేసినట్టు తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసేందుకు మూడు, రెన్యువల్ కోసం రెండు, యంత్ర పరికరాల మార్పునకు రెండు, యంత్ర పరికరాలు యాడింగ్ ఒకటి, క్లోజర్ అనుమతులకు మూడు, ఉద్యోగుల మార్పుకు ఒకటి దరఖాస్తులకు కమిటీ ఆమోదం జారీ చేసిందన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే టోల్‌ఫ్రీ నెంబర్ 18004253368, వాట్సాప్ నెంబర్ 9494113365కు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ జె.నరశింహనాయక్, ఎఎస్‌పి ఎంజెవి.భాస్కర రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎస్.స్వప్న, డిఐఒ డాక్టర్ కెవి.సుబ్బరాజు, ఎపిపి డి.నాగబాబు, జిజిహెచ్ రేడియాలజీ హెచ్ఒడి డాక్టర్ బి.అనురాధ, స్వచ్ఛంద ప్రతినిధులు కె.వెంకటరావు, పి.చక్రవర్తి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల జీవనానికి భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-కాకినాడ

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని స్వాగతిస్తున్నామని స్మార్ట్ సిటీ ప్యాసింజర్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. బుధవారం కాకినాడ సుందరయ్య భవన్‌లో అసోసియేషన్ అధ్యక్షుడు నురుకుర్తి సూర్య ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు పాల్గొని మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఆటో డ్రైవర్స్ జీవన భద్రత చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు. మహిళల ఉచిత ప్రయాణంలో ఆటో డ్రైవర్‌లను భాగస్వాములను చేయాలని కోరారు. ఆటోలకు ఇంధనం అందించి, నెలకు రూ.26,000 చెల్లిస్తే రోజుకు 8 గంటల పాటు మహిళలను తమ గమ్యస్థానాలకు చేర్చడానికి ప్రభుత్వ పథకానికి లోబడి పని చేస్తామని తెలిపారు. నాయకులు నక్కా కృష్ణ, కోయా రాజు, పెంకే చంద్రరావు, చెక్కల దుర్గా ప్రసాద్, చాట్ర శ్రీనివాస్, పిట్టా అప్పారావు లతో పాటు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థినీ నిరంతరం పర్యవేక్షించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రతి విద్యార్థి ప్రగతి పై నిరంతరం సమీక్షించి వారి వారి అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించుటకు కషి చేయాలని విద్యాశాఖ ఆర్జేడి నాగమణి ఆదేశించారు. సామర్లకోట మండలం మాధవపట్నం జమున నగర్ లో గల ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆర్‌జెడీ నాగమణి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల యొక్క అన్ని అకాడమిక్ అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా పిలిపించి చదవడం, రాయించడం చేయించారు. గణిత పాఠంలో కూడిక, తీసివేత, గుణకారం, భాగహార అంశాలను అడిగి వారి పరిజ్ఞానాన్ని పరీక్షించారు. తరగతి బోధన, విద్యా ప్రవేశ కార్యక్రమాల అమలు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయులతో మాట్లాడిన ఆర్జెడీ నాగమణి విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు అంశాలలో నైపుణ్యాలను సాధించేందుకు అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. గణితంలోని ప్రాథమిక ప్రక్రియలపై శ్రద్ధ పెంచాలన్నారు. సి, డి గ్రేడు విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం లేదా సాయంత్రం రెమిడీయల్ తరగతులు నిర్వహించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్శనలో పాఠశాల పనితీరుపై ఆమె సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ జయప్రకాశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన శక్తిని పరిశీలిస్తున్న ఆర్‌జెడి నాగమణి

స్కూల్‌కు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

రాయభూపాలపట్నంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో బాలికల టాయిలెట్స్ రిపేర్ నిమిత్తం గుమ్మళ్ల మనోజ్ కుమార్ ఆర్థిక సాయం అందజేశారు. రాయభూపాలపట్నం గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ ఆస్ట్రేలియాలో స్థిరపడ్డారు. ఆయన భార్య అషిత పుట్టినరోజు సందర్భంగా ఈ ఆర్థిక సాయం హెచ్‌ఎం ఎంఎస్ఎన్.మూర్తికి అందజేశారు.

ఔషధ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఇంటి ఆవరణలో ఆరోగ్యానికి మేలు చేసే ఔషధ, వనమూలికల మొక్కలను పెంచడం మేలని సైంటిస్ట్ కె.జగన్నాథ శర్మ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ మూలికల, ఔషధ మొక్కల దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఔషధ మొక్కలు ఆరోగ్యానికి మేలు చేయడమే గాక అనేక రకాల సౌందర్య ఉత్పత్తులలో వినియోగిస్తారన్నారు.

వృద్ధులకు అందని రేషన్

ప్రజాశక్తి-గొల్లప్రోలు

60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినా రేషన్ డీలర్లు మాత్రం ఇవ్వకుండా జాప్యం చేస్తూ ప్రభుత్వ నిర్ణయానికి తూట్లు పొడుస్తున్నారు. కొంతమంది డీలర్లు వృద్ధులు రేషన్ షాపుకు వెళ్ళలేకపోవడంతో రేషన్ కాజేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఈ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు.

కార్టూన్ 'నిజం'

స్మార్ట్ మీటర్లు బిగించొద్దని ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం, ప్రత్తిపాడు

ఇంటికి స్మార్ట్ మీటర్ల బిగించవద్దంటూ ప్రజా వేదిక ఆధ్వర్యంలో బుధవారం పెద్దాపురం మండలం దివిలి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ స్టేషన్ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేదారి నాగు మాట్లాడుతూ సాక్షాత్తు రాష్ట్ర మంత్రి ప్రజల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు వెయ్యొద్దని చెప్పినప్పటికీ ప్రజల అనుమతి తీసుకోకుండానే స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయటం అన్యాయమన్నారు. గోరింటలో ప్రజల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని, వెంటనే ఈ మీటర్ల ఏర్పాటు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే షాపులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేశారని, ఏదైనా విద్యుత్ కంప్లైంట్ వస్తే ఆన్‌లైన్ ద్వారా కంప్లైంట్ రిజిస్టర్ అయిన తర్వాత మాత్రమే ప్రిపేర్ చేస్తున్నారన్నారు. ఇప్పటికే బిగించిన మీటర్లన్నీ తొలగించి పాత మీటర్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాగాపు నాగు, రామిశెట్టి సుబ్రహ్మణ్యం, మంతెన సత్తిబాబు, దేవాడ పాపేశ్వరరావు, కృష్ణమూర్తి, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

ప్రత్తిపాడు ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్స్ బిగించవద్దని ప్రజావేదిక ఆధ్వర్యంలో ప్రత్తిపాడు కరెంటు ఆఫీస్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు.. ఈ ధర్నాకు జిల్లా నాయకులు చెక్కల రాజ్ కుమార్ మాట్లాడారు. అధికారంలోకి రాకముందు చంద్రబాబు అనేక మీటింగ్‌లలో ఈ స్మార్ట్ మీటర్ల ద్వారా జగన్మోహన్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడ్డారని, దీనిని వ్యతిరేకించాలని పిలుపు ఇచ్చి, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే స్మార్ట్ మీటర్లు బిగించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రొంగల ఈశ్వరరావు నిట్ల శ్రీను, పాకలపాటి సోమరాజు, పి.రాంబాబు అనంతలక్ష్మి, పి.వరలక్ష్మి, సుబ్బలక్ష్మి, సత్యవతి మంగాలక్ష్మి, లోవరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం దివిలిలో ధర్నా చేస్తున్న నాయకులు

అందుబాటులో ఎరువులు లేక అవస్థలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆర్ఎస్‌కె ఎరువుల కోసం చూస్తున్న రైతులు

కట్టమూరులో అందుబాటులో ఎరువులు లేక రైతులు అవస్థలు పడుతున్నారని వైసిపి నాయకులు రంగనాథం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వరి నాట్లు వేసుకుని రైతులు ఎరువుల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గ్రామంలోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి ఎరువుల కొరతపై అధికారులను ప్రశ్నించగా ఎరువుల కొరత ఉందని వారు తెలిపారన్నారు. ప్రస్తుత రైతుల వ్యవసాయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆయన వ్యవసాయాధికారులకు విజ్ఞప్తి చేశారు. సకాలంలో రైతులకు ఎరువులు అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాగిరెడ్డి నారాయణరావు గంధం సత్తిబాబు రంగనాథం జయబాబు, రాసవంశెట్టి ముసలయ్య, వీరన్న పాల్గొన్నారు.

సైన్స్ మానవ పురోభివృద్ధికి ఉపయోగపడాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

సైన్స్ మానవ పురోభివృద్ధికి ఉపయోగపడాలని, వినాశనానికి కాదని ఎసిటి సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ అన్నారు. స్థానిక పద్మనాభ కాలనీలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో చిల్డ్రన్స్ క్లబ్ ఎసిటి సైన్స్ సెంటర్ సంయుక్తంగా బుధవారం నిర్వహించిన హిరోషిమా డే సభలో ఆయన ప్రసంగించారు. హైస్కూల్ హెచ్‌ఎం రవీంద్ర అధ్యక్షతన హిరోషిమా అణుబాంబు అనే అంశంపై జరిగిన ఈ సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ అణుబాంబు విధ్వంసాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా మానవుడు సైన్సు, టెక్నాలజీని అభివృద్ధి చేస్తూ వాటి ద్వారా నిరంతరాభివృద్ధి సాధిస్తున్నాడన్నారు. అనేక రంగాలు అభివద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు. సైన్స్ అందించిన ఫలాలన్నీ మానవాళి అందరికీ చేరవేసినప్పుడే ప్రపంచం సుఖ సంతోషాలతో అభివద్ధి చెందుతుందన్నారు. 1945 ఆగస్టు 6 వ తేదీన జపాన్లోని హిరోషిమా నగరంపై అమెరికా ప్రయోగించిన అణుబాంబు విధ్వంసం నేటికీ మానవాళిని కలత పెడుతూనే ఉందన్నారు. చిల్డ్రన్స్ క్లబ్ కార్యదర్శి రొంగల అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

పంచాయతీ కార్మికులకు నెలల తరబడి బకాయిలు ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ఎపి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ నాయకులు చింతపల్లి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. రూరల్ ప్రాంతంలోని 18 గ్రామ పంచాయతీల్లో నిధుల కొరతతో పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు విడుదల చేయకపోవడంతో కుటుంబాలకు తిండికి లేక, ఇంటి అద్దెలు కట్టుకోలేక, అప్పుల సుడిగుండంలో చిక్కుకుని అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామాల్లో సేవ చేసే పంచాయతీ కార్మికులకు ఇంద్రపాలెం పంచాయతీలో మే, జూన్, జూలై మూడు నెలల జీతాలు బకాయి, రమణయ్యపేట పంచాయతీలో జూన్, జూలై రెండు నెలలు, తూరంగి పంచాయతీలో జూన్, జూలై రెండు నెలలు బకాయిలు ఉన్నాయన్నారు. ఆగస్టు నెల మొదటి వారం గడిచినా నేటికీ ఇంకా కార్మికులకు జీతాలు చెల్లించలేదు. అనేక పంచాయతీల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఇంటి పన్నులతోనే అభివృద్ధి చేస్తామంటే నిధులు సరిపోని పరిస్థితి ఉంది. 14 ఏళ్లుగా పాలకవర్గాలు లేని కారణంగా ఏ గ్రాంటులూ రాని ఈ పంచాయతీల్లో కార్మికుల జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించేటట్లు మంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలని అజయ్ కుమార్ కోరారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యతాలోపం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఉప్పాడ, కొత్తపల్లి జిల్లా పరిషత్ ప్రాథమిక బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు కె.సిద్దు, మండల కార్యదర్శి సిహెచ్.లోవరాజు కోరారు. బుధవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం, పాఠశాల ఆవరణను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు పలు సమస్యలను గుర్తించినట్లు తెలిపారు బెండపూడి నుంచి అల్లూరు సీతా రామరాజు సంస్థ ఏదైతే ఉందో వారు వద్ద నుంచి భోజనం త్వరగా పాఠశాలకు తీసుకురావడంతో భోజనం చల్లబడిపోయి ఉండలు కట్టినట్లు ఉండడంతో బాలికలు భోజనం చేయలేక పోతున్నారని తెలిపారు. కొంతమంది విద్యార్థులు ఇంటి వద్ద నుంచి క్యారేజీలు తెచ్చుకొని భోజనాలు చేస్తున్నట్లు విద్యార్థులు తెలిపారని పేర్కొన్నారు. ఒక్క పూట లోనే రెండు విడతలగా భోజనం పెడుతున్నారని ఈ నేపథ్యంలో అక్కడ ఉపాధ్యాయులను నిలదీయగా ఇంటి నుంచి తెచ్చుకుంటున్న అన్నం కూడా కలిపి తినాలని బలవంతం చేస్తున్నారని తెలి పారు. విద్యార్థులకు తాగునీరు కూడా అందడం లేదన్నారు. అనంతరం సమస్యలపై ఎంఇఒ వేణుగోపాలకు వినతిపత్రం అందించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

డ్రోన్ నిఘాలో తుని పట్టణం

డ్రోన్ నిఘాలో తుని

ప్రజాశక్తి-కోటనందూరు

తుని పట్టణ పరిధిలోని అన్ని పాఠశాలలు, ప్రైవేట్ కళాశాలల వద్ద రోజూ సాయంత్రం డ్రోన్స్ కెమెరాతో ప్రత్యేక నిఘా కొనసాగి కొనసాగిస్తున్నామని తుని పట్టణ సిఐ ఎం.గీతా రామకృష్ణ తెలిపారు. డ్రోన్ కెమెరా ద్వారా అనుమానిత వ్యక్తులను గుర్తించడం, విద్యార్థినీ విద్యార్థుల్లో భద్రత భావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతి భద్రతల పర్యవేక్షణకు డ్రోన్స్ తో పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుని పట్టణ ఎస్ఐ విజయబాబు పాల్గొన్నారు.

కూటమి పాలనలో దళితులపై పెరిగిన దాడులు

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని కేంద్ర మాజీ మంత్రి, సిడబ్ల్యూసి మాజీ సభ్యుడు చింతా మోహన్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చత్తీస్‌ఘడ్, అరకు ప్రాంతాల మధ్య ఉన్న అటవీ ప్రాంతంలో సంపద, ఖనిజాలను కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు అప్పగించేందుకు ఆదివాసీలను అనేక రకాలుగా హింసించి చంపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో మద్యం పాలసీ విధానంలో రూ.కోట్ల అవినీతి జరిగిందని, వారిలో ప్రతి ఒక్కరూ జైలుకి వెళ్ళడం ఖాయమన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో పారిశ్రామికవేత్తలకు రూ.14 లక్షల కోట్ల రుణమాఫీ చేసిందని, బిజెపి పెద్దలకు రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందన్నారు. 2014, 2019, 2024లో ఎన్నికల్లో బిజెపి ఇవిఎంలను ట్యాంపరింగ్ చేసిందని చింతా మోహన్ తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎన్‌ఆర్‌కు 'టిల్లపూడి' పరామర్శ

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలం సుంకరపాలెం టిడిపి నాయకులు చీకట్ల నాగేశ్వరరావు, తల్లి చీకట్ల అర్జమ్మ ఇటీవల మరణించడంతో ఆయనను మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు సుంకరపాలెం సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు, టిడిపి కూటమి నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా గుంటముక్కల సూరిబాబు, విష్ణు, సుంకర రామచంద్రరావు, మర్రి అశోక్, కొమ్మిరెడ్డి బద్రి, తాతపూడి నాగేశ్వరరావు తదితరులు పరామర్శించారు.


ఘటనపై విచారణ చేస్తున్న ఆర్‌జెసి త్రినాథరావు

ఫేక్ చలానాలపై ఆర్‌జెసి త్రినాథరావు విచారణ

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం దేవస్థానంలో కనకదుర్గ మ్యాన్ పవర్ ఏజెన్సీ నిర్వాహకులు కార్మికుల ఇపిఎఫ్ నిధులు చెల్లించకుండా ఫేక్ చలనాలు సృష్టించిన ఘటనపై ఆర్‌జెసి త్రినాధరావు బుధవారం విచారణ చేపట్టారు. ఇఒ సుబ్బారావు సమక్షంలో ఏజెన్సీ నిర్వాహకులు, అధికారులతో వివరాలు సేకరించారు.

పంచాయతీ, సచివాలయ ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-కిర్లంపూడి

గెద్దనాపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శులు విజయ్ కుమార్, సురేష్, సచివాలయ ఉద్యోగులను బుధవారం ఘనంగా సత్కరించారు. గెద్దనాపల్లి పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ పంతం సీతారామ నెహ్రూ అధ్యక్షతన సర్పంచ్ మొల్లేటి గంగాభవాని గంగాధర్ ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో భీశెట్టి శివాజీ, నామన నాగేశ్వరరావు, పంతం దాసు, బిరిసి రాజేష్, జ్యోతుల దొరబాబు, దాడి త్రిమూర్తులు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్‌వివి.రమణ, ఇనకోటి గంగాధర్ ఉన్నారు.

ఘనంగా ఎంఎల్‌ఎ సతీమణి పుట్టినరోజు

ప్రజాశక్తి - జగ్గంపేట

ఎమ్ఎల్ఎం జ్యోతుల నెహ్రూ సతీమణి, జగ్గంపేట సొసైటీ మాజీ అధ్యక్షురాలు మణి పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు మండలంలోని ఇర్రిపాక చేరుకుని మణితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వరరావు, ఎస్‌విఎస్.అప్పలరాజు, దేవరపల్లి మూర్తి, జీను మణిబాబు, నండ్ల చిరంజీవి, అడబాల వెంకటేశ్వరరావు, వేములకొండ జోగారావు నాయకులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని దూభచర్ల గ్రామానికి చెందిన దొబ్బిడి పెద్దిరాజు(42) గత నెల 30వ తేదీన పురుగుమందు తాగాడు. నాటి నుంచి అతను ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్యం విషమించి బుధవారం మృతి చెందినట్లు సిఐ బాలాశౌరి తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదిలావుంటే, మృతుడు పెద్దిరాజు ఆత్మహత్యపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత కొన్నేళ్లుగా స్థానిక డైట్ కళాశాల రోడ్లో కొబ్బరి బోండాలు, చెరుకు రసం విక్రయాలు చేస్తూ పెద్దిరాజు జీవనాన్ని సాగిస్తున్నాడు. అయితే ఆ దుకాణం తమకు అడ్డుగా ఉందని పక్కన ఉన్న కాంప్లెక్స్ నిర్వాహకులు పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బందిపై ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇతనిపై పంచాయతీ, సచివాలయ సిబ్బంది ఒత్తిడి చేయడంతో మనస్థాపానికి గురియైన పెద్దిరాజు గత నెల 30న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. నాటి నుంచి ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి బుధవారం మృతి చెందాడు. అతను మృతిపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ విమర్శలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీలో భద్రపరిచారు.

15 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - రాజానగరం

మండల పరిధిలోని ఆటోనగర్ సమీపంలో లారీలో తరలిస్తున్న 15 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ నుంచి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని సమాచారం రావడంతో జాతీయ రహదారి దివాన్ చెరువు సమీపంలో పౌర సరఫరాల అధికారులు తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా లారీలో తరలిస్తున్న పిడిఎస్ బియ్యం 324 సంచులలో 15,190 కేజీలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బియ్యం విలువ రూ.6,98,740, లారీ విలువ రూ.12 లక్షలు ఉంటుందని మండల పౌర సరఫరాల అధికారి గులుగూరి బాపిరాజు తెలిపారు. సంబంధిత బియ్యం యజమానులపై 6 ఎ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. బియ్యాన్ని గొడౌన్‌కు తరలించి వాహనాన్ని రాజానగరం పోలీసులకు అప్పగించినట్లు బాపిరాజు తెలిపారు.

పురుగు మందుల షాపులో తనిఖీలు

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని బావాజీపేట గ్రామంలో రామ్ విజయ్ ఎంటర్‌ప్రైజస్ పురుగుల మందులు షాపుపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయశాఖ అధికారులు తనిఖీలు చేశారు. అనధికారంగా గౌడన్‌లో నిలవ చేసిన సుమారు రూ.10,33,249 విలువ చేసే పురుగుల మందులతోపాటు, గొడౌన్‌ను సీజ్ చేశారు. గొడౌన్ యజమానిపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎస్ఐ జి.మధుబాబు, అసిస్టెంట్ జియోలజిస్టు ఎస్.లక్ష్మినారాయణ, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

ముగ్గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

ప్రజాశక్తి - ఆలమూరు

216 ఎ జాతీయ రహదారిపై మండలంలోని జొన్నాడ సెంటర్ కూడలిలో సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్ఐ జి.నరేష్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలను బుధవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముగ్గురిపై కేసులు నమోదు చేశారు.

ఓవర్ లోడు ఆటోలపై కేసు నమోదు

ప్రజాశక్తి-కోటనందూరు

విద్యార్థినీ విద్యార్థులను ఆటోలపై అధిక సంఖ్యలో ఎక్కించుకొని తరలిస్తున్న ఆటోలపై సిఐ ఎం.గీతా రామకృష్ణ బుధవారం కేసులు నమోదు చేశారు. బుధవారం కాలేజీలు, స్కూల్స్‌కు తిరిగే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అధిక సంఖ్యలో విద్యార్థులు ఎక్కించుకోవడంతో పాటు రికార్డులు సక్రమంగా లేనివాటిపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌క్మి విజయ్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కాల్పుల్లో నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి-శంఖవరం

పెదమల్లాపురం పంచాయతీ శంగాధరలో ఇటీవల భార్యాభర్తలపై నాటు తుపాకీతో కాల్చిన ఘటనలో నిందితుని అరెస్టు చేసినట్టు డిఎస్‌పి శ్రీహరిరాజు తెలిపారు. చంద్రయ్య భార్య సూర్యవతికి నిందితుడు మణికుమార్‌కు వివాహేతర సంబంధం ఉంది. ఇటీవల మణికుమార్‌కు ఆమె దూరంగా ఉంటూ భర్తతో కాపురం చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో మణికుమార్ సూర్యావతిపై కక్ష పెంచుకున్నాడు. ఈ నెల 3న భార్యాభర్తల్దిరూ ఇంటి వద్ద నిద్రిస్తుండగా మణికుమార్ నాటు తుపాకీతో వారిపై కాల్పులు జరిపి పరారయ్యాడు. ఈ ఘటనలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. నిందితుడు మణికుమార్‌ను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. అతని నుంచి నాటు తుపాకీ, మందు గుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు డిఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్తిపాడు సిఐ సూరి అప్పారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

గొల్లప్రోలులో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. కోసిరెడ్డి అప్పలరాజు ఇంట్లో వెంకటలక్ష్మి దేవి వంట చేసింది. గ్యాస్ ఆఫ్ చేయడం మర్చిపోయింది. కొంతసేపటి తర్వాత స్టవ్ వెలిగించగా మంటలు వ్యాపించడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-యానాం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కురసాంపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కె.కుమార్ కుటుంబాన్ని స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బుధవారం పరామర్శించారు. మృతుని కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

పదవులు పొందిన వారిని సన్మానిస్తున్న నాయకులు

తెలుగు యువత మండల అధ్యక్షునిగా రమేష్

ప్రజాశక్తి-గండేపల్లి

తెలుగు యువత మండల అధ్యక్షునిగా గండేపల్లికి చెందిన సంకువల్లి రమేష్ ఎంపికయ్యారు. ఐటిడిపి మండల అధ్యక్షునిగా పసుమర్తి సుబ్రమణ్యం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎలమాటి కాశి, మహిళా ప్రధాన కార్యదర్శిగా శ్రీదేవి, రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీగా చంద్రు బ్రహ్మరాజు, ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షునిగా దారా కాటయ్య, టిఎన్‌టియుసి సెక్రెటరీలుగా వెంపటి పట్టాభిరామయ్య, కోసూరి వెంకటరామయ్య, ఉపాధ్యక్షునిగా కొమ్ముకూరు శ్రీను, బిసి సెల్ సెక్రెటరీగా పేరారపు అబ్బులు నియమితులయ్యారు. వీరిని టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహనరావు, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్, కుంచే రాజా, వెంపాటి రాజు, ఎల్.రామకృష్ణ, పైల వెంకన్న అభినందించారు.

80 మంది నిరుద్యోగులకు ఉపాధి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఈ మేళాలో పలు సంస్థల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు 241 మంది నిరుద్యోగుల హాజరు కాగా 80 మంది ఎంపికయ్యారు. వీరికి ఎంఎల్ఎ సత్యప్రభ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, వార్డు కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, యండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, పెండ్ర శ్రీను, కూటమి నాయకులు మేడిశెట్టి బాబి, జ్యోతుల పెదబాబు, డెవలప్‌మెంట్ కో ఆర్డినేటర్ ఎన్.సత్యవతి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెఎంఎస్.రాజశేఖర్, డిఎస్‌డిఎం కొండలరావు ఉన్నారు.

ఇర్రిపాకలో పోలీసు చెక్ పోస్టు

ప్రజాశక్తి - జగ్గంపేట

టోల్‌టేట్ తప్పించుకుని వెళ్ళే భారీ వాహనాలను నిలుపుదల చేసేందుకు మండలంలోని ఇర్రిపాక వద్ద పోలీసు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. ఇటివల రామవరం హైవే నుంచి ఇర్రిపాక వెళ్ళే రోడ్డును నిర్మించారు. ఆ రహదారి మీదుగా భారీ వాహనాలు వెళ్తే రోడ్డు పాడవుతుందని ఇటు రామవరం, అటు ఇర్రిపాక వద్ద అడ్డంగా గడ్డర్లను ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో వాటిని సైతం ఢీకొట్టి ధ్వంసం చేశారు. దీంతో పోలీసులు చెక్ పోస్టు ఏర్పాటు చేసి పహరా కాస్తున్నారు.

బీచ్ రోడ్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది ట్రాఫిక్‌ను సరి చేయాల్సిన పోలీసులు కానరాకపోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. బుధవారం ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో పర్యాటకుల తాకిడి ఎక్కువయ్యింది. దీంతో కార్లు, బైకులు ఇరువైపులా నిలుపుదల చేయడంతో నేమాం సమీపం వద్ద వాహనదారులు గంటల తరబడి వేచి ఉండవలసిన పరిస్థితి నెలకొంది. సాయంత్రం సమయంలో బీచ్ రోడ్లో గస్తీ కాస్తున్న పోలీసులు ట్రాఫిక్కును నియంత్రించేందుకు కనీసం ప్రయత్నం కూడా చేయకపోవడంతో వాహనదారులు అసహనం వ్యక్తం చేశారు.

'రైతులకు అండగా ఉంటాం'

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటోందని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. ధర్మవరంలో సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా దాసం శేషారావుచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముల కన్నబాబు, జనసేన నాయకులు మేడిశెట్టి సూర్య కిరణ్, వరుపుల రామకృష్ణ, బి.కొండబాబు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంట చేల పరిశీలన

ప్రజాశక్తి- తాళ్లరేవు

ఉప్పు నీటి రొయ్యల చెరువు నుంచి వచ్చే ఊట నీరు వల్ల దెబ్బతిన్న పంట పొలాలను అధికారులు బుధవారం పరిశీలించారు. పి.మల్లవరం పంచాయతీ పెదపేట సమీపంలో కాశివాని తూము పంటకాలువపై సాగు చేస్తున్న ఉప్పునీటి చెరువు వల్ల పంట పొలాలు దెబ్బతిన్నాయని రైతులు ఆందోళన చేసిన నేపథ్యంలో అధికారులు పరిశీలించారు. మత్స్యశాఖ అధికారి వి.అనురాధ, రాజశ్రీ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ జ్యోతి ప్రియాంక పంట పొలాల్లో రైతులు సేకరించిన ఉప్పు నీరును పరిశీలించారు. రొయ్యల చెరువు వద్ద ఉన్న ఊటనీరును పరిశీలించాలని రైతులు కోరిన మీదట ఆయా శాంపిల్స్‌ను సేకరించి పరీక్షలకు పంపిస్తామని ఎఫ్‌డిఒ వి.అనురాధ తెలిపారు. రైతులు ధూళిపూడి నాగేశ్వరరావు, వెంటపల్లి రామకృష్ణ, కన్నీడి జగన్, మల్లాడి నాగార్జున, దున్నా తాతారావు, సబ్బతి చిన్నారి, ముద్రే బాబులు, మల్లాడి వెంకన్న, పెయ్యల జనార్ధన్ పాల్గొన్నారు.

రొయ్యల చెరువులకు అనుమతులు సరికాదు

ప్రజాశక్తి- తాళ్లరేవు

మల్లవరం ఎస్‌సి గ్రామానికి దగ్గరలో పంట పొలాల మధ్య రొయ్యల చెరువులకు అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఈ చెరువుల వల్ల పంటలు నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని సిపిఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. రైతాంగం సమస్యపై వారం రోజుల క్రితం రైతుల ఫిర్యాదు మేరకు చెరువులను, పంటపొలాలను, కాలువను పరిశీలించామన్నారు. గ్రామానికి దగ్గరలో ఏ విధమైన ఊటనీరు దిగే అవకాశం లేని ప్రాంతంలో పంట పొలాల మధ్యన బోరు నీళ్లతో రొయ్యల సాగు చేయడానికి సంబంధిత రైతుకు అధికారులు ఏ విధంగా అనుమతి ఇచ్చారో జిల్లాస్థాయి అధికారులు వెంటనే విచారణ చేయాలని కోరారు.

రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-తుని

అమృత భారత్ కింద తుని రైల్వే స్టేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ప్రత్యేక రైల్లో తుని చేరుకున్న ఆయన స్టేషన్ పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతా పరంగా చేపడుతున్న చర్యలు, ట్రాక్‌ను పరిశీలించారు. రిజర్వేషన్ ప్రయాణికులకు రిటైరింగ్ రూమ్స్ ఏర్పాటు చేయాలని, వందే భారత్, ముంబై ఎల్‌టిటి, ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌కు తునిలో హాల్ట్ కల్పించాలని, రెండో నెంబర్ ప్లాట్‌ఫారంపై మరో టికెట్ బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయాలని రైల్వే జడ్‌వేర్ సీసీ బెంబర్ బి.శ్రీను కోరారు.

ప్రశాంతంగా సామాజిక తనిఖీ సభలు

ప్రజాశక్తి-తాళ్లరేవు



వినతిపత్రం అందిస్తున్న ఈశ్వరరావు

ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామసభలు ప్రశాంతంగా ముగిశాయి. కోరంగి పంచాయతీ వద్ద సర్పంచ్ పెయ్యల మంగేష్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా రిసోర్స్ పర్సన్ తనిఖీ వివరాలను సభకు తెలియజేశారు. ఉపాధి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మంగేష్ సూచించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, డిప్యూటీ ఎంపిడిఒ ప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. సుంకరపాలెంలో సర్పంచ్ టిళ్లపూడి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో జిల్లా రిసోర్స్ పర్సన్ కె.శ్రీనివాసరావు సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వల్లీబాబు, పరిశీలకులు డి.డేవిడ్, నాయకులు మర్రి అశోక్, గుంటముక్కల సూరిబాబు, సుంకర చంద్రం, గుంటముక్కల విష్ణు, కొప్పిశెట్టి బుజ్జి, తాతపూడి నాగేశ్వరరావు, కోరుకొండ రవి పాల్గొన్నారు.

జక్కంపూడికి పలువురి ఘన నివాళి

మాజీ మంత్రి, జక్కంపూడి రామ్మోహన రావుకు పలువురు బుధవారం ఘనంగా నివాళి అర్పించారు. ఆయన జయంతి సందర్భంగా పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

జక్కంపూడికి నివాళి అర్పిస్తున్న కాకినాడ రూరల్ నేతలు

కాకినాడ రూరల్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్స్ లింగం రవి, ముద్దాల తిరుపతిరావు రాజమండ్రి రూరల్ ధవళేశ్వరం ఎర్రకొండ మీద బొడ్డేటి శివాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. తొలుత జక్కంపూడి విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల పోసికుమార్, గోత్ర అపురూప కుమార్ పాల్గొన్నారు.

తాళ్లరేవు వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఉంగరాల సంతోష్, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ తాళ్లరేవు సంతపేటలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద జక్కంపూడికి ఘనంగా నివాళుల్పించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ కాదా గోవింద కుమార్, సర్పంచులు వెంటపల్లి నూకరాజు, పంపన రామకృష్ణ, పోతుల రత్నకుమారి, కోరుకొండ కిరణ్ కుమారి, నాయకులు బొంతు మోహన్, కొపనాతి నాగరాజు, చిట్టూరి చలపతి, దడాల జగదీశ్, పందిరిపల్లి రాజేష్, రేవు నాగేశ్వరావు, పిల్లి మణికంఠ, గంటా దిలీప్, కన్నీడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట జక్కంపూడి రామ్మోహనరావు జయంతి వేడుకలను జగ్గంపేటలో మాజీ ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు కార్యాలయంలో నిర్వహించారు. సర్పంచులు నకిరెడ్డి నాగేశ్వరరావు, బోధిరెడ్డి చక్రరావు, జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా, అత్తులూరి సాయిబాబు పాల్గొన్నారు.

కళాశాలలో తరగతి గదుల ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక అన్నవరం సత్యవతీ దేవి డిగ్రీ కళాశాలలో ఒఎన్‌జిసి సిఎస్ఆర్ ఫండ్స్ రూ.32.87 లక్షలతో పునర్నిర్మించిన లైబ్రరీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల గదులను బుధవారం ఒఎన్‌జిసి ఇడి రత్నేష్ కుమార్, ప్రెసిడెంట్ ఒఎంఎస్ కాకినాడ శ్వేతా సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నేష్ కుమార్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు డాక్టర్ వి.అనంతలక్ష్మి అధ్యక్షత వహించి కళాశాల అభివృద్ధికి ఆర్థికంగా తోడ్పడుతున్న ఒఎన్‌జిసికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ కెప్టెన్ జి.ప్రమీలారాణి, లైబ్రేరియన్ లైబ్రరీ ఇన్‌ఛార్జి డాక్టర్ ఎం.సులక్షణ, అసిస్టెంట్ లైబ్రరీ ఆచార్యులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సువర్చల, ఐక్యూఐసి కో ఆర్డినేటర్ ఎం.వసంతలక్ష్మి పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు ఈ నెల 3న పెద్దాపురం ఎంఆర్. కాలేజీలో నిర్వహించిన అండర్-18 అథ్లెటిక్స్ సెలెక్షన్స్ పోటీల్లో ప్రతిభ కనపరిచారు. ఈ నెల 9, 11 తేదీల్లో చీరాలలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వారు ఎంపిక అయ్యారని ఆదిత్య కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌టివివిఎస్.కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిత్య పాలిటెక్నిక్‌లో చదువుతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యత ఇస్తామని, అందుకే తమ విద్యార్థులు క్రీడలలోను ప్రతిభ చూపుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడలలో శిక్షణ ఇచ్చిన కోచ్‌లు బి.అనిల్ గౌతమ్, మురళీ మోహన్‌ను అభినందించారు. ఈ సమావేశంలో పాలిటెక్నిక్ డీన్ ఎవి.మాధవరావు, అసోసియేట్ డీన్ పి.శ్రీనివాస్ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

వృద్ధులకు నూతన దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రమణయ్యపేట అడబాల ట్రస్టు కార్యాలయంలో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ తన పుట్టినరోజును పురస్కరించుకుని వద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుట్టినరోజును ఆడంబరంగా జరుపుకునే స్థోమత ఉన్నా కూడా పేద కుటుంబాలకు చెందిన వద్ధుల సమక్షంలో జరుపుకోవాలనే తలంపుతో తన పుట్టినరోజును జరుపుకుంటున్న డాక్టర్ అడ్డాల సత్యనారాయణ సేవా తత్పరత అభినందనీయమన్నారు. ఎస్.శ్రీ నగేష్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.

కొంతంగిలో వైసిపి నేత ముదునూరి పర్యటన

ప్రజాశక్తి-శంఖవరం

మండలంలోని కొంతంగిలో వైసిపి నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు ముదునూరి మురళీరాజు పర్యటించారు. గ్రామంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలను ఆయన కలుసుకున్నారు. గ్రామంలో అధికార పార్టీ నాయకులు వైసిప సానుభూతిపరులను ఏవైనా ఇబ్బందులకు గురి చేస్తే తన దృష్టికి తేవాలని, వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం ఇటీవల మరణించిన సర్పంచ్ దూడల రాంబాబు కుటుంబాన్ని పరామర్శించారు. వైసిపి మండల అధ్యక్షుడు నరాల శ్రీను, గింజల కొండలరావు, నరాల తాతబ్బాయి దడాల సతీష్, సప్పా రాంబాబు, చల్ల సత్యప్రసాద్, బొల్లు నాగేశ్వరరావు, తూపాటి బాబ్జి, కొప్పిన శ్రీను పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయం

ప్రజాశక్తి-పిఠాపురం

ప్రతి రైతూ తక్కువ ఖర్చయ్యే ప్రకతి వ్యవసాయ విధానాన్ని అలవాటు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వైవి.గంగాధర్ అన్నారు. బుధవారం జములపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో గంగాధర్ మాట్లాడారు. రైతులు రసాయనిక వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా ప్రకతి వ్యవసాయం విధానాన్ని అలవాటు చేసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ మూర్తి, ప్రకతి వ్యవసాయ సిబ్బంది సిహెచ్.గంగరాజు పాల్గొన్నారు.

జగ్గంపేటలో బీటలు వారిన వరి పొలాలు

ఎండలతో వరి పొలాల్లో బీటలు

ప్రజాశక్తి - జగ్గంపేట

వారం రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. వేసవిని తలపించేలా ఎండలు విపరీతంగా ఉండటంతో వరి పొలాలు బీటలు వాడుతున్నాయి. మెట్ట ప్రాంతమైన జగ్గంపేట మండలంలోని రైతులు ఖరీఫ్ సిద్ధమైనా వరుణుడు మాత్రం కరుణించడంలేదు. కొన్ని రోజుల క్రితం తుపాను ప్రభావంతో వారం రోజులు పాటు వర్షాలు కురవడంతో మండలంలోని కొన్ని చోట్ల దుక్కులు దున్నారు. ఖరీఫ్ సమయం మించి పోతోందని కొన్ని చోట్ల దమ్ములు చేసి వెదజల్లారు. అప్పటి నుంచి ఎండలు ఉండటంతో ఆ పొలాలు బీటలు వారుతున్నాయి.

వెంకన్న ఆలయ అభివృద్ధిపై చర్చలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పనపై మంత్రి నారా లోకేష్‌తో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు చర్చించారు. ఉండవల్లిలోని మంత్రి నివాసంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు బుధవారం యువనేత బండారు సంజీవ్ తో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు వాడపల్లి అభివృద్ధి అంశమై మంత్రి లోకేష్‌తో ఎంఎల్ఎ మాట్లాడారు. ఆలయంలో మూడు రోజులపాటు జరిగిన పవిత్రోత్సవాలు గురించి వివరించి స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. ప్రసాద్ స్కీం లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ఎంఎల్ఎ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ సానుకూలత వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

జిఒ 137 రద్దుకు డిమాండ్

ప్రజాశ క్తి - రామచంద్రపురం

విజయవాడ గవర్నర్ పేట-2 డిపోను లులూ మాల్ ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్ సంస్థ కు 99 సంవత్సరాలు లీజుకిస్తూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జిఒ నెంబర్ 137 రద్దు చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆర్‌టిసి ఆస్తులను నయా ఆర్థిక విధానాలలో భాగంగా ఈ ఆస్తులను ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పే విధానాలను ప్రభుత్వాలు తీసుకొస్తున్నాయన్నారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ రామచంద్రపురం ఆర్‌టిసి డిపోలో గేట్ మీటింగ్ నిర్వహించారు.

మహారాజశ్రీ 4వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,రాజమండ్రి
O.S.No. 430/2015

Between-
Dommeti Sri venkateswara Rao (died)
Dommeti Rama subrahmanya vara prasad rao and Others ...Plaintiffs
And
Pallela Ramana And Others ...Deffendants

D5. Challa Srinu, S/o. Satyanarayana, Hindu, resident of D.No.8-136/39, Ramana Doraveedhi, Gokavaram Village and Mandal, East Godavari District.
D6. Karri Ramadevi, D/o. Satyanarayana, Hindu, resident of D.No.8-136/39, Ramana Doraveedhi, Gokavaram Village and Mandal, East Godavari District.

పై నెంబరు దావాలో 5,6 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.13-08-2025** సం॥రం తేదీ ఉదయం **10.30**ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **నామా సత్యనారాయణ**
06-08-2025 అడ్వకేట్,రాజమండ్రి

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE KAKINADA
E.P. No.316 / 2021 IN ARC NO. 233 / 2019

Between:
M/s Shiram City Union Finance Ltd., Peddapuram Branch,
Rep. by its Asst. Genaral Manager & G.P.A Holder
D.Ram Mohan, Regional Manager Zonal Office, RAJAHMUNDRY
... Decree Holder
And
1.Ketha Ramana
2.Annabathula Srinivasa Rao
.....Judgement Debtors

JDR1: Ketha Ramana, S/o Abbulu, Age: 34 Years, D.No.1-62, Gollapeta, Valasapakala, Kakinada,Kakinada J.C.J.C

పై నెంబరు అమలు గ్రంథములో 1వ JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటిసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయు చున్నారు. కావునా శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **12-08-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావునా మీరు ఆరోజు **ఉదయం 10.30** ని॥లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షముగా మీరు తీర్మానితులు అవుదురు.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Gurram Srimannarayana Swami
Gurram Atchyutha Satya Sai Jyothi
Advocates, Kakinada
Cell No. 9866191397

వేలం ప్రకటన

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 69/2016
O.S. No. 106/2016

Between:
Akella Srinivasa Rao, S/o. late Venkata Sastry, Hindu, aged 17 years, resident of D.No. 16-2-2/F, F.No. 401, Sai Uday Kiran Apartments, I.V.Sastry Street, Sri Ram Nagar, Rajahmundry *...DHr*
AND
1. I.Mallidi Leelavathi, W/o. late M.V.Rama Reddy, Hindu, aged 30 years, resident of D.No. 10-1/18, High School Road, Kutukuluru JCJ.
2. Mallidi Naga Sivani, D/o. late M.Rama Reddy, Hindu, aged 12 years, D.No. 10-1/18, High School Road, Kutukuluru JCJ.
(the second defendant being minor represented by their mother natural guardian first judgement debtor)
...1, 2 JDrs

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్స్ తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో ది. **22-8-2025**వ తేదీన **ఉదయం** గం॥ **10.30** ని॥ల లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరములు

East Godavari District, Rayavaram Mandal, Ramachandrapuram Sub - Registry, Vedurupaka, Rayavaram Village, Block No. 7, D.No. 7-198, on eastern side of Tiled House of Vacant site is an extent of 315. 1/4 Sq. undivided and unspepified share yards of vacant site and bounded by:

EAST: Panchayath Lavatories - 69.06, **WEST:** Tiled house of Padala Satyanarayana - 60.00, **NORTH:** Pantha Bodhi - 41.00, **SOUTH:** Common pathway - 41.00

Within the above boundaries an extent of 315. 1/4 Sq. undivided and unspepified share *yards of site with all easementary rights.*

DHR విలువ: 80,000-00
అమీనా విలువ: 5,25,000-00
మార్కెట్టు విలువ: 3,78,600-00
JDr విలువ: ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
యిన్నమూరి బాలసుబ్రహ్మణ్యం
అడ్వకేట్, అజంతా హోటల్ దగ్గర, మెయిన్‌రోడ్, కోటగుమ్మం, రాజమండ్రి, సెల్: 9700845909

గిడ్డంగుల సంస్థ దినోత్సవం

కాకినాడ రూరల్ : గిడ్డంగుల సంస్థ కార్యాలయంలో 68వ వ్యవస్థాపక దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. సంస్థ విశ్రాంత జిఎం ఐ.ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ 1958 ఆగస్టులో 2127 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నాలుగు గిడ్డంగులతో సంస్థ ప్రారంభమైందన్నారు. నేడు 120 గిడ్డంగులతో ఈ సంస్థ రైతులకు సేవలు అందిస్తోందని తెలిపారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జీ (సినియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
I.P.12/2025

Between:-
kasireddi Srinivasa Rao ...petitioner
And
Bokka Vishnu Veera Brahmayya & 8 others
...Respondants

యీ నెంబరు I.P లో పై పిటిషనరును Insolvent గా Declare చేయించమని కోరుచూ ఈ నెంబరు I.P దాఖలు చేసినారు. సదరు I.P.లో శ్రీ కోర్టు వారు General Notice Order వేయగా సదరు **I.P** ని **11-08-2025 వ** తేదీకి వాయిదా వేసినారు. సదరు Respondant's మరియు ఎవరికైననూ అక్షేపనలు వున్నచో శ్రీ పై కోర్టు వారు ఎదుట వాయిదా తేదిన ఉదయం **10:30** గం॥లకు హజ్రై తెలుపుకోనవలెను.

వాయిదా తేదీ 11-08-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
చింతపల్లి అజయ్ కుమార్
అడ్వకేట్,విద్యుత్ నగర్,
అమలాపురం అమలాపురం
05-08-2025 Cell: 98498 64699

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రత్తిపాడు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు
E.P. No. 21/2023, O.S. No. 11/2021

బిట్వీన్:
శ్రీమతి కీర్తి సునీత, భర్త: రామ జోగేశ్వరరావు, వయస్సు 40 సంవత్సరాలు, డో.నెం. 49-53-20/23, దివ్యశక్తి అపార్టుమెంట్స్, బాలయ్య శాస్త్రి లేఅవుట్, విశాఖపట్నం.
మరియు
శ్రీమతి కంచుస్తంభం శారద, భర్త: వెంకట సత్యప్రసాద్, వయస్సు 59 సంవత్సరాలు, డో.నెం. 3-5-911, ఎ.ఐ.టి.యు.సి. లైన్, హిమాయత్ నగర్, హైదరాబాద్.

ప్రకటన

పై అమలు గ్రంథంలో డిక్రీ హోల్డర్ అయిన కీర్తి సునీత, జడ్జిమెంట్ డెటార్ అయిన కంచుస్తంభం శారద గారి పైన పై కోర్టులో షెడ్యూల్డు ఆస్తిని తన పేరుమీద రిజిష్టర్ చేయమని పిటిషన్ పెట్టుకొనగా, శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్ని నోటీసులు పంపించినా తీసుకోకుండా తప్పించుకొనుచున్నారు. కావున ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 14-08-2025న వాయిదా ఉన్నది.** ఆరోజున ప్లీడరు గారి ద్వారా గాని, స్వయంగా గాని వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలసిందిగా కోరుచున్నాము. లేని ఎడల ఈ అమలు గ్రంథం మీ పరోక్షమున తీర్మానించబడును.

చెలంకూరి రామకృష్ణ, అడ్వకేట్
ప్రత్తిపాడు, సెల్: 7013902939

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపాల్ సివిల్(సీనియర్ డివిజన్) జడ్జి వారి కోర్టులో
O.S.No.95/2013

Between:-
1. యాళ్ల వెంకట రామ్మోహన రావు& వగైరా ...వాది
మరియు
1. శ్రీ విజ్జు రవికుమార్
8. శ్రీమతి కసుకుర్తి గీత దేవి & వగైరా ...ప్రతివాదులు
టు.
8. శ్రీమతి కసుకుర్తి గీత దేవి,భర్త.వీర వెంకట సూర్యనారాయణ, వయసు.44సం॥లు, రాజమండ్రి.

పై నెంబరు దావాలో 8వ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టువారు దావా సమన్లు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్ స్టిట్యూట్ సర్వీస్ ద్వారా దావా సమన్లు అమలుపరచుటకు ఉత్తర్వులు ఇచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియచేయటమైనది. కావున మీరు **ది.11-08-2025వ తేదీ.ఉ.10-30ని॥లకు** కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది. 11-08-2025
ఎన్.సూర్యనారాయణ
కొవ్వూరు. అడ్వకేట్, పాతపేట
తేది.06-08-2025 కొవ్వూరు

వేలం ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
E.P. 57/2015 in O.S 3/2014 SCJ Narsipatnam

Between:-
Sri Chelluri Sattibabu, S/o Rajababu Hindu, Age 48 years, Business. Kapu Veedhi, 7th Ward, Narsipatnam Town and Municipality, Vizag of narsipatnam Dist **...DHR**
And
Sri Medisetti Aruna Kumar, S/o Sai Venkatareddy Naga Kumar, Hindu, Age 40 years, Business Gabbalavaripalem, Kodurupadu (PO),Allavaram Mandal, Dr. B.R.A.Konaseema of Amalapuram Dist **...JDR**

పై నెంబరు డిక్రీ బాకీ వసూలుకు గాను JDR తాలూకు JDR కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గల షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని DHR వేలంకు తీసుకొని వచ్చుచున్నారు. సదరు వేలం పైకోర్టు వారి ఎదుట వాయిదా తేది **ది.18-08-2025**సం॥న ఉదయం**10.30** గం॥లగాయితు జరుగును. పాటలో పాల్గొనదలచిన వారు DHR అడ్వకేటు గారి ఆఫీస్ లో వివరములు తెలుసుకొనవచ్చును.

షెడ్యూల్

తూర్పుగోదావరి జిల్లా. ప్రస్తుతం Dr. B.R.A. Konaseema Dist., అల్లవరం సబు రిజిస్ట్రార్ లో చేరిన అల్లవరం మండలం, అల్లవరం గ్రామం తాలూకు కోడూరుపాడు పంచాయతీలోని Zeroity Dry R.S.No.170/1 an Ac. 0.15 Cents Westeran Side of North an extent of Ac 0-03 3/4 or cts 186.5 Sq. yards or 152.46 sq. meters site and D.No.5-1, Tiled House Westeran side of North House part. Boundaries as follows:
East:- House part Chavadi of Medisetti Sai Venkatareddy Naga Kumar;
South:- Joint Chavadi in between Medisetti Satyanarayana and this Property;
West:- Remaining site (Road);
North:- Site of Nadimpalli Subbaraju. with all easement rights etc.
DHR Value: 3,00,000/-
Amina Value:
JDR Value:

R.D.V.G.V.Prasad
Advocate for DHR
Amalapuram Narsipatnam
05-08-2025 Cell: 80747 06152